


Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం, 15 సెప్టెంబర్ 2024

పేజీలు: 06


# రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన పోచారం.



## అభినందించిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ లోని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ రాష్ట్ర ఉద్యాన శాఖ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా పలువురు మంత్రులు, నాయకులు విచ్చేసి పోచారం శ్రీనివాస్ రెడ్డిని అభినందిం చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, తెలంగాణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు కేశవరావు, షబ్బీర్ అలీ, జితేందర్రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి, మనోహర్రెడ్డి, కాలెయాదయ్య , ప్రకాషగౌడ్, దానం నాగేందర్, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి , రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు కాసుల బాలరాజు, ఈరవత్రి అనిల్ కుమార్, రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ ఎం రవీందర్ రావు, హైదారా బాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ బోజా రెడ్డి ,రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ బి.గోపి, ఉద్యానవన శాఖ కమిషనర్ శ్రీమతి యాస్మిన్ భాషా, ప్రజాప్రతినిధులు,రాష్ట్ర స్థాయి నాయకులు ఆయనను అభినందించారు. ఈ పదవీ బాధ్యతల స్వీకారానికి బాన్సువాడ నియోజకవర్గంతో పాటు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుండి భారీ ఎత్తున ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు హాజరై పోచారం శ్రీనివాస్ రెడ్డి ని శాలువాలు, పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోచారం కుటుంబ సభ్యులు, మాజీ డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# రూ.33 లక్షల విలువైన అల్పజోలం పట్టివేత.

## ♦ ముగ్గురు వ్యక్తుల అరెస్టు.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి 33 లక్షలు విలువైన నిషేధిత అల్ప్రజోలంను నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో కల్తీకల్లు తయారీలో కీలకమైన నిషేధిత అల్ఫాజోలం సరఫరా గుట్టు రట్టు కోసం నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ధాడులు నిర్వహించారు. ఎన్ఫోర్స్ మెంట్ ఇద్దరు సిఐలు వెంకటేష్ స్వప్న, ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ షాకిర్ హుస్సెన్, సిబ్బందితో ఈ ఆపరేషన్ చేపట్టారు. గాంధారి మండలానికి చెందిన భూమగొని ప్రవీణ్ గౌడ్, ఎల్లారెడ్డి మండలం రుద్రారం గ్రామానికి చెందిన దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, నాగిరెడ్డిపేట మండలంలోని మాసాని పల్లి గ్రామానికి చెందిన బండారి సిద్ధి రామ గౌడ్ లను పట్టుకొని వీరి వద్ద



నుంచి 33 లక్షల రూపాయల విలువ గల 3 కిలోల 340 గ్రాముల నిషేధిత అల్ఫాజోలం ను స్వాధీనం చేసుకొన్నట్టు, వారి వద్ద నుంచి ఒక బైక్ ను, 2 సెల్ ఫోన్ లను స్వాధీన పర్చుకున్నట్టు, ఈ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ తెలిపారు. అలాగే మాసాని పల్లి గ్రామానికి చెందిన బండారి బాబా గౌడ్ పరారీలో ఉన్నట్టు ఆయన తెలిపారు. ఫరారీ లో ఉన్న బాబా గౌడ్ కోసం గాలిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

# విద్యుదాఘాతంతో రైతు మృతి.

రాజంపేట, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్

విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన రాజంపేట మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం., ఎల్లారెడ్డిపల్లి తండాకు చెందిన ఎల్లయ్య తన వ్యవసాయ బావి వద్ద స్టార్టర్ సమీపంలో గడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబఎల్లయ్య సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు రాజంపేట ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.



# బిచ్కుందలో నివాసపు ఇంట్లో అగ్ని ప్రమాదం...

♦ కాలి బూడిదైన నిత్యవసరాలు నగదు

♦ సిలిండర్ లీకేజీ నా లేదంటే ఫ్రీజర్ కంప్రెసర్ పేలుడుతో నా..?





**బిచ్కుంద, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

బిచ్కుంద మండల కేంద్రంలోని ఓ కుటుంబానికి చెందిన నివాసకు ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుని ఇంట్లోని నిత్యవసర వస్తువులతో పాటు నగదు సైతం కాలి బూడిదైన ఘటన చోటు చేసుకుంది. కాగా ఈ అగ్ని ప్రమాదం గ్యాస్ సిలిండర్ వంట చేసుకునేందుకు ఉపక్రమించిన క్రమంలో నా లేదంటే ఫ్రీజర్ యొక్క కంప్రెసర్ పేలడు వలన ఏమో తెలియదు గానీ ఒక్కసారిగా మంటలనుకోవడంతో కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురై పరుగులు తీయడంతో క్షణాల్లో మంటలు వ్యాపించి పెద్ద ఎత్తున మంటలు రావడంతో ఇరుగుపొరుగువారు కలిసి బిందెలతో నీళ్లను సరే మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన రహీం షాకు చెందిన నివాసం గృహంలో ఉదయాన్నే వంట చేసేందుకు ఉపక్రమిస్తున్న గ్రామంలో సిలిండర్ పొయ్యి వెలిగిస్తున్న క్రమంగా పక్కగానే ఉన్న పక్కనే ఉన్న ఫ్రిడ్జ్ కు సంబంధించిన కంప్రెషర్ సైతం ఒకేసారి పెద్ద శబ్దంతో పేలి మంటలు అంటుకున్నట్లు ఈ ఘటనలో తమ పంట భూములకు సంబంధించి లావాదేవీల విషయంలో దాచిన సుమారు లక్ష పై చిలుకు నగదు కాలి బూడిద వడంతో పాటు నిత్యావసర వస్తువులు, సర్వం కోల్పోయేలా పూర్తిగా అన్ని వస్తువులు సైతం కాలి బూడిద అయ్యాయని తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు అయినారు లక్షల అమర స్తి నష్టం సంభవించినట్లు బాధితుడు తెలిపారు. ఈ ఘటనలో ఎరుగుపొరుగు వారు మంటలను ఆర్పి గ్రామంలో పూర్తి సహాయ సహకారాలు అందించినప్పటికీ హుటాహుటిన ఫైర్ సిబ్బంది వచ్చి అగ్ని ప్రమాదానికి సంబంధించిన మంటలను పూర్తిగా చల్లార్చినట్లు బాధితుడు తెలిపారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

## ఎస్సై సాయి కుమార్

**బిక్కనూర్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఎస్సై సాయి కుమార్ చెప్పారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల మైదానంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీ బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలుపు ఓటములను సమానంగా క్రీడాకారులు స్వీకరించాలని సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించిన గ్రామ యూత్ సభ్యులను ఆయన అభినందించారు.



అంతకుముందు ఎస్సై సాయి కుమార్ ను యూత్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది లింగాల రాజబాబు గౌడ్, యూత్ సభ్యులు జెపి చంద్రశేఖర్ గౌడ్, భాను ప్రసాద్, రాకేష్, అజారుద్దీన్, రవీందర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఓం శ్రీ సాయి గణేష్ మండలి వద్ద అన్నప్రసాద కార్యక్రమం

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 14



గణపతి నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని రెంజల్ మండల కేంద్రంలోని ఓం శ్రీ సాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని మున్నూరు కాపు గణేష్ మండలి, శ్రీ బాల గణేష్ మండలి వద్ద, శ్రీ రామ్ మందిర్ గణేష్ మండలి వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. విగ్రహని దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇవ్వడం జరిగిందని, కమిటీ నిర్వాహకులు తొమ్మిది రోజులపాటు పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఎనిమిదవ రోజున అన్న మహాప్రసాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి నిర్వాకులు గాలిపెల్లి శ్రీనివాస్, గొల్ల పోశెట్టి, ముమ్మాయి నాగరాజు, భూమేష్, రాజు, శివకుమార్, హనుమాన్లు, సాయిబాబా, వంశీ కృష్ణ, సందీప్,నరేందర్, ప్రసాద్,మనీష్, మంజునాథ్, సంజయ్, కిరణ్, బన్నీ, కృష్ణ, వరుణ్, సర్వేష్, ప్రశాంత్, మనోజ్,సంతు, రాంచందర్, విష్ణువర్ధన్, నిశాంత్, ఉదయ్, ఆకాష్, గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దృష్టికి హాస్టల్ సమస్యలు.

**భీమ్‌గల్, సెప్టెంబర్ 14,సూర్య మేజర్ న్యూస్**



భీమ్‌గల్ పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో నెలకొన్న సమస్యలను శనివారం ఎంపీడీఓ సంతోష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో గుర్తించిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. స్టూడెంట్స్ కు అందజేస్తున్న భోజన వసతి పరిశీలించారు. బాత్రూం, ఆహార నిలువలు, హాస్టల్ వసతులు, పరిసరాలను పరిశీలించారు. హాస్టల్ లో రెగ్యులర్ వార్డెన్ నియామకం, ఆర్వో ప్లాంట్ మరమ్మతు, సీసీ కెమెరాల ఏర్పాటు, టాయిలెట్స్ రిపేర్, రూఫ్ లీకేజీ సమస్య, డ్రైనేజీ ప్రాబ్లెమ్ తో పాటు కాంపౌండ్ వాల్ సమస్యలను గుర్తించారు. వీటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

# యువతి అదృశ్యం పై కేసు నమోదు చేసిన పోలీసులు

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**



ఎల్లారెడ్డి మండలంలోని మల్లాయి పల్లి గ్రామానికి చెందిన యువతి అదృశ్యం ఐనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు., భూమా అనూషవ్వ కు ఒక కూతురు, కొడుకు సంతానం. కాగా ఈ నెల 13న అనూషవ్వ, ఆమె బంధువులు కలిసి తన కూతురైన భూమా మహేశ్వరి కి పెళ్లి సంబంధాలు చూద్దామని ఉదయం ఇంటి నుంచి వెళ్ళినారు. ఆ సమయంలో అనూషవ్వ కూతురు మహేశ్వరి ఒక్కతే ఇంట్లో ఉన్నది. ఆ తరువాత అనుషవ్వ, ఆమె బంధువులు మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో తన కూతురు మహేశ్వరి 18 కనిపించలేదు. వెంటనే ఆమె కోసం చుట్టుపక్కల తెలిసిన వారి వద్ద వెతకగా మహేశ్వరి ఆచూకీ దొరకకపోవడంతో యువతి తల్లి తండ్రులు శనివారం పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చెయ్యగా వారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడి ప్రమాణ స్వీకారానికి తరలిన బీర్కూరు మండల నాయకులు.

**బీర్కూర్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**



బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారుడిగా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా బీర్కూరు మండలం మరియు వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు మరియు నాయకులు భారీ ఎత్తున ప్రమాణ స్వీకారానికి హాజరయి పోచారం శ్రీనివాసరెడ్డి కి శాలువా, పులదండలతో తమ అభిమాన నాయకుడికి సత్కరించి అభినందలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు తిలకేశ్వరి రఘు, సందీప్, శశికాంత్, కొరిమే రఘు, దుంపల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మెడలో చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరి రిమాండ్

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 14**




మాచారెడ్డి మండలంలోని గజియా నాయక్ తండ లో ఈనెల రెండవ తేదీన పందిరి రాజవ్వ అనే మహిళ నివాసం ఉంటున్న ఇంటిలోకి చొరబడి మెడలో నుంచి బంగారు చైనును కిష్టాజివాడ గ్రామానికి చెందిన గడి ముందటి మానస గన్‌పూర్ గ్రామానికి చెందిన సంతోష్ అనే వ్యక్తులు దొంగలించుకుని వెళ్లి ఎక్కడైనా అమ్ముకుందామని బైక్ పై వెళుతుండగా శుక్రవారం మాచారెడ్డి పోలీసులు వెహికల్ చెకింగ్ లో పట్టుకొని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచి జైలుకు పంపించడం జరిగినట్లు మాచరెడ్డి ఎస్సై అనిల్ తెలిపారు.

# పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 14

పోగొట్టుకున్న సెల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు ఎస్ఐ రాజశేఖర్ శనివారం ఠాణాలో అందించారు. కొత్తపల్లి గ్రామానికీ చెందిన షబ్బీర్,బొంకన్ పల్లి సుమలత, అమ్రాద్ తండా బాలాజీ, బొర్గం(కే) గ్రామ మోహన్ లు సెల్ ఫోన్లను ఎక్కడో పడేసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. పోలీసులు వివరాలు నమోదు చేసి ఫోన్లని గుర్తించి బాధితులకు అందించారు. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్న, దొంగతనానికి గురైన ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఎస్ఐ సూచించారు.



# వసతి గృహాన్ని తనిఖీ చేసిన అధికారులు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్. సెప్టెంబర్ 14



మండలంలోని ప్రభుత్వ వసతి గృహాలను తాహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో శంకర్ నాయకులు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తనిఖీ చేపట్టారు. శనివారం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో మరియు బాలికల వసతి గృహంలో తనిఖీ చేపట్టారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజన అందిస్తున్న పై మరియు వారి సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్లలో ఎటువంటి అపరిశుభ్రత ఉండకుండా చూసుకోవాలని వంటవారికి ఆదేశించారు. నాణ్యత మైనటువంటి భోజనాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. వీరి వెంట వసతి గృహాల్లో వార్డెన్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సేవా కార్యక్రమాలలో యువత ముందుండాలి

బిక్కనూర్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్



సేవా కార్యక్రమాలలో యువత ముందుండాలని ఎస్సై సాయి కుమార్ సూచించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఆయన మండలంలోని పెద్ద మల్లారెడ్డి, బిక్కనూర్ గ్రామాలలో ప్రతిష్టించిన వినాయక మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హిందూ దళ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, అలాగే వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, నిమజ్జన కార్యక్రమంలో పోలీస్ లకు యూత్ సభ్యులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం చేసే పెద్ద చెరువును పరిశీలించిన

## జిల్లా ఎస్పీ, ఎల్లారెడ్డి డి.ఎస్.పి






ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని వినాయక నిమజ్జనం చేసే ఎల్లారెడ్డి పెద్దచెరువును కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ శనివారం మధ్యానం పరిశీలించారు. వినాయకుని నిమజ్జనం చేసే రోజున ఎలాంటి చర్యలు తీసుకోవాలో పోలీస్ శాఖకు సూచించారు వినాయకులను క్రేన్ ద్వారా మాత్రమే చేసేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలని చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని ప్రధాన రహదారిపై ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే చెరువులో నీరు నిండుగా ఉండడం వల్ల ఎవరిని చెరువులోకి అనుమతించవద్దని సూచించారు. నిమజ్జనం రోజున చిన్న పిల్లలు నీటిలో దిగకుండా చూడాలని, అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినాయకుని ఊరేగింపు రోజు న పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీ సంఘటన జరగకుండా ఎప్పటి కప్పుడు పరిస్థితిని గమనిస్తూ నిఘ ఏర్పాటు చేసుకో వాలని, సిసి కెమెరాల ద్వారా పోలీస్ స్టేషన్ నుండి పరిశీలించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు, ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్, ఎస్ఐ బొజ్జ మహేష్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్ట బలోపేతానికి చర్యలు తీసుకోవాలి.

భీమ్‌గల్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్



తరచూ బుంగలు పడుతున్న చెన్న చెరువు బలోపేతం చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ సూచించారు. శనివారం మండలంలోని పురాణిపేట్, లింగపూర్ గ్రామాల మధ్యలో ఉన్న చెన్న చెరువును కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు వంద శాతం నిండింది. వర్షపు నీరు చెరువులోకి చేరడంతో అక్కడక్కడా బుంగలు పడుతున్నాయి. ఇప్పటికే మూడు, నాలుగు చోట్ల బుంగలు పడ్డాయి. దాంతో ఇరిగేషన్ అధికారులు, ఆయకట్టు రైతులు తాత్కలికంగా బుంగలను పూడ్చివేయడం జరిగింది. విషయం తెలుసుకున్న ముత్యాల చెరువు కట్టను స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అక్కడి నుండే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి చెరువు బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు బుంగ పడి తెగిపోతే ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో చెరువు మరమ్మతు కొరకు సుమారు 18 లక్షలు మంజూరు అయ్యాయని, మంజూరైన నిధులతో పూర్తి స్థాయిలో పనులు చేసే వరకు బిల్లులు మంజూరు చేయవద్దని అధికారులకు తెలిపారు. సదరు కాంట్రాక్టర్ ద్వారానే చెరువు పై ఉన్న చెట్లను తొలగించడం చేయించాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి, జేజే నర్సయ్య, అనంత్ రావు, నల్లూరి శ్రీనివాస్, పల్లె శేఖర్, సీహెచ్. గంగాధర్ ఆయకట్టు రైతులు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్



విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన ధర్మ రెడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని ధర్మారెడ్డి గ్రామానికి చెందిన జోడు కృష్ణ (40) శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో భోజనం చేసుకుని తన ఇంటి ముందు గల పొలంలో కి వెళ్లి వస్తానని భార్యతో చెప్పి వెళ్లాడు,ఉదయమైనప్పటికి తిరిగి ఇంటికి రాకపోవడంతో, కుటుంబ సభ్యులు వెతకగా గ్రామ శివారులో జోడు నారాయణ పొలంలో బోరు మోటర్ వద్ద సర్వీస్ వైరు కుడిచేతుకు తగిలి ప్రమాదవశాత్తు అక్కడికక్కడ చనిపోయి ఉన్నాడని, కుడి చేయి చూపుడు వేలు కాలిపోయాయని భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

# బిచ్కుంద బస్టాండ్లో వృద్ధురాలి మెడలోంచి బంగారం చోరీ

**- గత రెండు నెలల నుండి మహిళల మెడలో నుంచి బంగారు నగలు చోరీ అవుతున్న కేసుల చేదించడంలో ఫలితం శూన్యం**

**- పట్టపగలే చోరీలు జరుగుతున్న పోలీస్ పికెట ఏర్పాటు చేయకపోవడం తో రెచ్చిపోతున్న దొంగలు .**

బిచ్కుంద, సెప్టెంబర్ 14 , సూర్య మేజర్ న్యూస్



బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో గత రెండు మూడు నెలల నుంచి మహిళల టార్గెట్ చేసుకొని దొంగలు స్వైర విహారం చేస్తూ మహిళల మెడలోంచి బంగారు నగల చోరీకి పాల్పడుతున్న, కనీసం కేసుల పరిష్కారంలో ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేకపోవడం ఆపై దొంగల జాడ కూడా కని పెట్టలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కారణం పోలీసు సిబ్బంది తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపుతున్నారన్న వాదనలకు దొంగతనాలతో పాటు అక్రమ ఇసుక వ్యాపారాలు అదేవిధంగా గుట్కాల అమ్మకాలు సైతం మెండుగానే కొనసాగు తున్నాయి. తాజాగా బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ లో హనుమాజీపేట కు చెందిన వృద్ధురాలు గాండ్ల సాయమ్మ 70 కు చెందిన ఒక తులం, ఎనిమిది మాసాల బంగారు గుండ్ల హారాన్ని దొంగలు బస్సు ఎక్కుతున్న క్రమంలో తెంచుకు పోవడంతో అప్రమత్తమైన వృద్ధురాలు కేకలు వేయడం తో ఓ మహిళతోపాటు మరో వ్యక్తి పట్టపగలు అందరూ చూస్తుండగానే పరిగెత్తుకుంటూ పారిపోవడం అక్కడి స్థానిక బస్టాండ్ ఉన్నటువంటి సీసీ కెమెరాలు, రికార్డు అయిన దృశ్యాలు కనిపించే వస్తున్నాయని బాధితురాలు తన గోడు వెల్లబోసుకుంది. ఈ విషయ మై స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి పోలీసులకు ఆశ్రయించే క్రమంలో ఫిర్యాదును లిఖితపూర్వకంగా తీసుకుంటు న్నట్లు స్థానిక ఎస్సై మోహన్ రెడ్డి సూర్య మేజర్ న్యూస్ కు చరవాణి ద్వారా సమాచారం కోరడంతో చెప్పుకు రావడం గమనించదగ్గ విషయం కానీ గత రెండు నెలల నుంచి పెద్ద ఎత్తున వృద్ధులు మరియు మహిళలే టార్గెట్ గ పెద్ద ఎత్తున బంగారు నగల చోరీ జరిగి పెద్ద ఎత్తున బిచ్కుంద పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయినప్పటికీ నేటి వరకు ఒక్క కేసు కూడా పూర్వ గది లోకి రాకపోవడం బట్టి చూస్తే దొంగతనాలకు గురైన నగలు రికవరీ అవు తాయా? దొంగలు పట్టుబడతారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలలో రికార్డ్ అయిన దృశ్యాలను పరిగణలోకి తీసుకొని కేసున త్వరితగతిన దర్యాప్తు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు పెండింగ్ దశలు ఉండడం ఆపై గత రెండు నెలల క్రితం బిచ్కుంద మండల కేంద్రంలోని ఏటీఎం నే దొంగలు ఎత్తుకొని పోయి నెలలు గడుస్తున్నా ఆ కేసు సైతం ఇప్పటివరకు పురోగతి లోకి రాకపోవడం బట్టి చూస్తే పోలీసు అధికారులు విధి నిర్వహణలో ఎంతటి నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారు అన్న సందేహాలను ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా ఈ దొంగతనాల విషయంలో స్థానిక పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ శ్రద్ధ చూపి దొంగతనాలకు పాల్పడిన వారిని గుర్తించేలా మాపై దొంగతనాలకు గురైన సొత్తును రికవరీ అయ్యేలా చర్యలు తీసుకుని బాధితులకు అప్పజెప్పాలి అన్న పలువురు బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పోచారం ప్రాజెక్టు పర్యటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని పర్యటక శాఖ చైర్మన్ కు మాజీ జెడ్పిటిసి వినతి.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్



కామారెడ్డి - మెదక్ జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులలో పోచారం ప్రాజెక్టు ఒకటి. ప్రాజెక్టుకు వందేళ్ల ఘన చరిత్ర ఉంది. నిజాం ప్రభుత్వంలో నిర్మించిన పోచారం ప్రాజెక్టు చెక్కు చెదరకుండా ఉంటూ రెండు మండలాల పరిధిలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తోంది, పోచారం ప్రాజెక్టును పర్యటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని, శనివారం స్థానిక మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, కూకట్పల్లి లోని పర్యటక శాఖ చైర్మన్, నివాసం కి వెళ్లి పటేల్ రమేష్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా, మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, మెదక్ - కామారెడ్డి జిల్లాల్లో వివిధ పర్యాటక ప్రాంతాలకు మధ్యలో ఉన్న ఈ పోచారం ప్రాజెక్టు ను ఆధునికరించి పర్యటక కేంద్రంగా ఏర్పాటు చేసి ఈ ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలతో పాటు అభివృద్ధి చేయాలన్నారు,దట్టమైన అడవి ప్రాంతంలో పోచారం ప్రాజెక్టు నిర్మించి వందేళ్లు పూర్తవుతోంది. ఇటూ నిజామాబాద్ జిల్లా కేంద్రానికి 89 కిలో మీటర్లు.. ఆటూ హైదరబాద్ నగరానికి 100 కీలో మీటర్ల దూరంలో ఉందన్నారు. ఈ పోచారం ప్రాజెక్టుకు 19 కిలో మీటర్ల దూరంలో ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మెదక్ చర్చ్ ఉందని, చర్చి కాస్త సమీపంలోనే పోచారం అభయారణ్యం ఉందని, పోచారం ప్రాజెక్టు నుండి 30 కిలోమీటర్ల దూరంలో నిజాంసాగర్ ప్రాజెక్టు ఉండడంతో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అన్ని అవకాశాలున్నాయన్నారు. ఈ ప్రాజెక్టును పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రకృతి ప్రేమికులు స్థానికులు కోరుతున్నారన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 14



నీలా అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలను నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి తెలిపారు. శనివారం మండలంలోని అంబేద్కర్ నగర్ అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలు తల్లిదండ్రులు, పిల్లలకు పుట్టినరోజు కార్యక్రమాలు మరియు ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగిందని, పౌష్టికాహారం గురించి గవర్నమెంట్ డెలివరీ ల గురించి మరియు కేవలం ముర్రు పాలు గురించి మరియు తల్లిపాల విశిష్టతను తెలిపారు అన్నారు. గర్భిణీలకు శ్రీమంతాలను చేపట్టారు. గర్భవతులు బాలింతలు తప్పనిసరిగా ఆకుకూరలు, పండ్లు, పల్లి పట్టీలు వంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఏఎల్ఎంఎస్ సి కమిటీ సభ్యులు, ఐకెపి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు.

భీమ్గల్ ,సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్



తెలంగాణ రాష్ట్ర నూతన పీసీసీ అధ్యక్షుడిగా ఇటివలే నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మండల నాయకులు కలిశారు. ముచ్కూర్ మాజీ ఎంపీటీసీ , మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కైరి భూమా గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బురెడ్డి సంతోష్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, బసరి రాజు, నరేందర్ గౌడ్, భీమ్గల్ మాజీ సొసైటి చైర్మన్ కోనేరు బాల గంగాధర్, ముచ్కూర్ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భీమ్గల్ ప్రాంత మారుమూల గ్రామంలో జన్మించిన మహేష్ కూమార్ గౌడ్ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకుడి గా ఎదిగినందుకు ఎంతో సంతోషంగా గర్వకారణంగా ఉందని భూమా గౌడ్ అన్నారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు చెపట్టాలని ఆశా భావం వ్యక్తం చేశారు. గీతా కార్మికుల అభివృద్ధి కొరకు పాటుపడాలని ఆయన కోరారు.

# గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం.

బీర్కూర్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్

బీర్కూర్ లో శనివారం శ్రీ ఉమామహేశ్వర గణేష్ మండలి మరియు గాండ్ల తిలకేశ్వర సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతిష్టించిన గణనాథునికి 9 రోజుల పాటు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజన నిర్వహిస్తున్నామని, నిర్వాహకులు తెలిపారు. శనివారం రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర కమిటీ అధ్యక్షులు సతీష్, కార్యదర్శి శ్రావణ్ ,కోశాధికారి సందీప్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, పవన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపం వద్ద అన్నదానం.

రాజంపేట, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్



రాజంపేట మండల కేంద్రంలోని గల్లీ గణేష్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం సభ్యుల ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తుల హాజరై వినాయకుడిని దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ పుష్పరాజు, గ్రామ పూజారి, గౌరీనాథ్, సురేష్, సాయిబాబా, నాందేవ్, నర్సింలు, ప్రతాప్, భాస్కర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 14



మాక్లూర్ కు చెందిన మహిళ అదృశ్యమైనట్లు ఎస్ఐ రాజశేఖర్ శనివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం., ఈ నెల 11న ఉదయం నుంచి కనబడలేనందున చుట్టూ పక్కల గ్రామాల్లో, బంధువుల ఇళ్లలో వెతికారు. ఆమె ఆచూకీ లభ్యం కాక పోవడంతో శనివారం మాక్లూర్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

బోధన్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్



నిజామాబాద్ జిల్లా సాలూరు మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యం లో శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు విఘ్నేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదన్న స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సాలూరు గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమానికి వచ్చేసి ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## మహిళల ఆధ్వర్యం గౌడ్స్ కాలనీ లోనీ గణేష్ విగ్రహం వద్ద,భారీ ఎత్తున అన్నదానం.

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉత్సవ కమిటీ మహిళలు.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గౌడ్స్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద మహిళలు శనివారం పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మహిళలు మాట్లాడుతూ., ప్రతి యేట పెద్ద ఎత్తున గణేష్ ఉత్సవాలను నిర్వహించుకున్నట్లు ఈ ఏడాది కూడా నిర్వహిస్తామని తెలిపారు. వర్షాలు బాగా కురవాలని చెరువు కుంటలునిండలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకున్నట్లు వారు తెలిపారు. లడ్డు వేలంపాట నూట ఒక్క రూపాయి టోకెన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు,అనంతరం అన్న ప్రాసదన ఏర్పాటు చేశారు. అన్నప్రసాద కార్యక్రమానికి పట్టణంలోని పుర ప్రముఖులు, వ్యాపార వేత్తలు, నాయకులు హాజరై వినాయకుడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ ముత్తా మాల ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నీలకంఠం, వినోద్ కుమార్, రిటైర్ ఉపాధ్యాయుడు రవీందర్, బాల్ కిషన్ గౌడ్, ప్రతాప్ గౌడ్, రమేష్ గౌడ్, ముత్తు ప్రవీణ్ , వేణు గౌడ్, శ్యామ్ గౌడ్, ప్రమోద్ గౌడ్, సాయిరాం గౌడ్, లింగం గౌడ్, మహేందర్ గౌడ్,తో పాటు పెద్ద ఎత్తున మహిళలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

### సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం.

### ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.





ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల లో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ., జేయల్ ఫిజిక్స్, పిజిటి ఫిజికల్ సైన్స్, పిజిటి ఇంగ్లీష్, టి జి టీ,ఫిజికల్ సైన్స్, టి జి టి, గణితం, పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గలవారు ఈనెల 17 న మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్స్ పాల్ నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టు కోర్సుల్లో 55 శాతం మార్కులతో ఉండాలని బోధనలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు నిబంధనలకు లోబడి ఎంపిక ఉంటుందని తెలిపారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.



మండలంలోని పెద్ద ఆత్మకూరు గ్రామంలో గణేష్ మండపం వద్ద రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున భక్తులు గ్రామస్తులు అన్నదాన కార్యక్రమంలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులు పిల్లాపాపలతో పాడిపంటలతో చల్లగా ఉండాలని వినాయకుని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి,రెడ్డి సంఘం నాయకులు మల్లారెడ్డి, నరేందర్ రెడ్డి, వసంత్ రెడ్డి, నారాయణరెడ్డి, ధర్మం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్పి ప్రభుత్వ పాఠశాలలో హిందీ భాష దినోత్సవం వేడుకలు.



ఎడపల్లి, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్ : ఎడపల్లి మండలం ఏఆర్పి క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు హిందీ భాష దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హిందీ పండిత్ అయినా శివానందంను ఘనంగా సన్మానించారు. అనంతరం శివానందం హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు. దేశ భాషల్లో హిందీ భాష తప్పనిసరిగా వచ్చి ఉండాలని, దేశంలో ఎక్కడైనా హిందీ మాట్లాడడానికి మనకు అనుకూలంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రమేష్,, ఉపాధ్యాయ బృందం సురేందర్, సాయిలు, సురేందర్ గౌడ్, స్రవంతి,సౌజన్య, భూషణ్, గంగారం, రమేష్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 14



మండలంలోని కల్లెడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యువజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం క్రీడా దుస్తులను అందజేశారు. కీర్తి శేషులు రవి, ఒడ్డెన్న జ్ఞాపకార్థం అలాగే మాజీ ఉపసర్పంచ్ మనీష్ గౌడ్, టార్గెట్ యూత్ వాళ్ళు క్రీడా దుస్తులను వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామోజీ నాగరాజ్, పిడి పింజ సురేందర్, మాజీ ఉపసర్పంచ్ మనీష్ గౌడ్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించిన తహసిల్దార్.

ఎడపల్లి, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్ : ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాదులో గల బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని తాసిల్దార్ ధన్వాల్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో గల మౌలిక వసతుల పట్ల ఆరా తీశారు. అనంతరం రికార్డును పరిశీలించి,వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య గురించి అడుగగా మొత్తం 73 మంది విద్యార్థులు ఉన్నారని,వార్డెన్ నర్సింహులు తెలిపారు.



